ప్రజాశక్తి
శనివారం 2 నవంబర్ 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

ఆశలు సమాధి చేస్తూ...

- ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు
- సౌకర్యాలపై తనిఖీలు శూన్యం

ప్రజాశక్తి-గుంటూరు

కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. గతంలో ఇంటర్, ఆపైన కోర్సుల విద్యార్థులకే పరిమితమైన ఆత్మహత్యలు ఇప్పుడు పాఠశాలల్లోనూ జరగడం ఆందోళన కలిగిస్తున్నాయి. రెండేళ్ల కాలంలోనే గుంటూరు జిల్లాలో సుమారు పదుల సంఖ్యలో విద్యార్థులు బలవన్మారణానికి పాల్పడ్డారు. కానీ ఒక్క ఘటనలో కూడా బాధ్యులపై చర్యలు తీసుకో లేదనే విమర్శలు వస్తున్నాయి. ఒకే క్యాంప్‌లో వరస ఘటనలు జరుగుతున్నా నివారణ చర్యలు తీసుకోకపోవటం శోచనీయం.

తమ పిల్లలు జీవితంలో బాగా స్థిరపడాలని అప్పులు చేసి ఆయా విద్యా సంస్థల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు పిల్లల జీవితం అర్ధంతరంగా ఆగిపోవటం తీవ్ర మనో ఆవేదనకు గురవుతున్నారు. ఎందుకు చనిపోతున్నారో కూడా ఎవ్వరికీ అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. ఇటీవల గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడంపై కుటుంబ సభ్యులు పలు

అనుమానాలు వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో ఆత్మహత్యకు సంబంధించిన ఆనవాళ్లేమి లేకపోవటం వారి ఆనుమానాలను మరింత బలోపేతం చేస్తోంది. దీన్ని మానవ హక్కుల సంఘం సుమోటోగా స్వీకరించింది.

ఇదే క్యాంపస్‌లో గతంలో ఒక విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గోరంట్లలోని శ్రీచైతన్య క్యాంపస్‌లో ఇంటర్ విద్యార్థి అనారోగ్య సమస్యతో చనిపోయాడు. వారం రోజులపాటు జ్వరంతో బాధపడుతున్నా యాజమాన్యం పట్టించుకోకుండా, తల్లిదండ్రు లకు సమాచారం ఇవ్వకపోవటంతో జబ్బు ముదిరి చివరికి చనిపోయాడు. సెప్టెంబర్‌లో బృందావన్ గార్డెన్స్ క్యాంపస్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిది. గతేడాది శ్రీచైతన్య నవభారత్ క్యాంపస్‌లో హాస్టల్ భవనంపై నుండి పడి 8వ తరగతి విద్యార్థిని చనిపోయింది. ఇటీవల విట్ యూనివర్సిటీలో, కెఎల్‌యులో వరుస ఘటనలు ఉండనే ఉన్నాయి. ఈ ఘటనలపై సంఘాలు, తల్లిదండ్రుల ఒత్తిడితో అప్పటికి కేసులు నమోదు అవుతున్నా ఆ తర్వాత బాధ్యులపై చర్యలే ఉండట్లేదు. దీంతో యాజమాన్యాలు కూడా నిర్లక్ష్యంగానే ఉంటుండగా ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి.

ఒత్తిడి..అవమానాలు..

కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థుల

2లో

పింఛన్ల పంపిణీలో సర్వర్ కష్టాలు

గంటల తరబడి లబ్ధిదారుల పడిగాపులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో శు క్రవారం సర్వర్ కష్టాలు ఎదురయ్యాయి. గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. రెండు గంటల పాటు పంపిణీ సాఫీగా సాగింది. ఉదయం 8 గంటలకు పంపిణీకి సాంకేతిక అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో సచివాలయాల సిబ్బంది క్రమంగా కార్యాలయాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో చాలా ప్రాంతాల్లో సర్వర్ తిరిగి పనిచేయడం ప్రారంభించింది. అంతేగాక నాలుగు గంటల పాటు సర్వర్ లేకపోవడంతో చాలా మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నుంచి సచివాలయాలకు వెళ్లారు. కొంత మంది తిరిగి ఇళ్ల వద్దకు వెళ్లండి మేమే వచ్చి

ప్రత్తిపాడు సచివాలయం-1 పింఛను కోసం నిరీక్షిస్తున్న లబ్ధిదార్లు

ఇస్తామని చెప్పడంతో మళ్లీ ఎండలో ఇళ్లకు చేరుకున్నారు.

ఒకేరోజు లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో సర్వర్ పనిచేసేలా సాంకేతిక సిబ్బంది చూడాల్సిన అవసరం ఉందని పలువురు సచివాలయాల ఉద్యోగులు, లబ్ధిదారులు వాపోయారు. అయితే పలు గ్రామాల్లో సచివాలయాల సిబ్బంది ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయకుండా సచివాలయాలు, అంగన్ వాడీ కేంద్రాల వద్దకు రావాలని ఆంక్షలు పెట్టారని

2లో

ఉచిత సిలిండర్ కోసం నమోదు అవసరం లేదు.. 2 లో

8 నుండి సిపిఎం ప్రజాపోరు ప్రచార యాత్ర

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నవంబర్ 8 నుండి 15వ తేదీ వరకూ జిల్లావ్యాప్తంగా 'ప్రజాపోరు' ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. 15వ తేదీన మండల కేంద్రాల్లో, జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తగిన మెజారిటీ లేకపోయినా ప్రజావ్యతిరేక విధానాలు అవలబిస్తోందని, ప్రజలపై భారాలు మోపుతోంద అన్నారు. ముఖ్యంగా రాష్ట్రాల హక్కులను, రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ జమిలీ ఎన్నికల విధానం తీసుకురాబోతుందని చెప్పారు. పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు, నిత్యావసర సరులకు ధరలు విపరీతంగా పెరిగాయని, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని అన్నారు. దేశంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టబెడుతోందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, దాడులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.6072 కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు సిద్ధమైందని విమర్శించారు. ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని, మద్యం పాలసీలో బెల్టుషాపుల ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని, నిధుల కోసం కేంద్రాన్ని వత్తిడి చేయాలన్నారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించాలని, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని, పెదవడ్లపూడి హైలెవెల్ ఛానల్‌ను పూర్తి చేయాలని కోరారు. ఆయా డిమాడ్లపై జరిగే ఇంటింటి ప్రచారం, ఆందోళనలు చేపడతామని చెప్పారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఇ.అప్పారావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాఠశాల నుండి మరోసారి పరారీ

ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల బదిలీ - హద్దు మీరిన 10 మంది విద్యార్థులూ ఇళ్లకు

ప్రజాశక్తి-చిలకలూరిపేట, యడ్లపాడు

యడ్లపాడు మండలంం వంకాయలపాడు వద్దున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుండి విద్యార్థులు మరోసారి పారిపోయారు. గతంలో ఇదే పాఠశాల నుండి కొంతమంది

2లో

ఆశలు సమాధి చేస్తూ...

(మొదటి పేజీ తరువాయి)

బలవన్మరణాల్లో ఎక్కువ భాగంగా చదువులో ఒత్తిడి, అవమానాలే కారణాలుగా తెలుస్తున్నాయి. చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల తరగతి గదుల్లో కొద్దిమంది ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటుంది. మార్కులు పెంచే పేరుతో తోటి విద్యార్థుల మధ్య అవమానకరంగా మాట్లాడటం ఇబ్బందికరంగా ఉంటుంది. రెండేళ్ల క్రితం గార్డెన్స్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఉపాధ్యాయుడు నీకు చదువు రాదని అవమానకరంగా మాట్లాడటంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెసిడెన్సియల్ హాస్టల్స్‌లో కూడా ఒత్తిడికి కారణం అవుతున్నాయి. సరిగా అవహన కూడా లేకుండానే ఆరో తరగతికే హాస్టల్స్‌లో చేర్పిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేకుండా, ఒకే గదిలో పది పదిహేను మంది విద్యార్థులను ఉంచుతున్నారు. ఒక ఆట లేదు..ఒక పాటా లేదు. ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకూ చదువు..చదువు..ఇదే లోకంగా ఉంటోంది. ఐఐటి, జేఈఈ, ఎంసెట్ ఓరియెంటేషన్ పేరుతో చదువుల భారం పడుతోంది. విద్యార్థులందరికీ ఒకే సామర్థ్యాలు ఉండకపోవటంతో ఆ ఒత్తిడిని అందరూ స్వీకరించలేకపో తున్నారు. హాస్టల్స్‌కు అనుమతులు ఉన్నాయా..? ఉంటే వాటిల్లో సౌకర్యాల పట్ల విద్యాశాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడట్లేదు. ఘటన జరిగినప్పుడు వెళ్లి పరిశీలించటం తప్ప సౌకర్యాలు ఉన్నాయా..? లేదా..? తనిఖీలు లేవు. బోధిస్తున్న ఉపాధ్యాయుల అర్హతలేంటో పరిశీలించట్లేదు. కార్పొరేట్ విద్య పట్ల తల్లిదండ్రుల ఆలోచనలోనూ మార్పు రావాలని విద్యావేత్తలు అంటున్నారు. మార్కులు, ర్యాంకుల కోసం ఒత్తిడి చేయటం వల్ల ఉపయోగం లేదని, ఆహ్లాదకరమైన చదువే పిల్లల్లో సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అంటున్నారు.

పాఠశాల నుండి మరోసారి పరారీ

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు పారిపోగా పోలీసులు వెతికి పట్టుకొచ్చారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల వేధింపులు తాళలేక తాము వెళ్లిపోయామని గతంలో అధికారుల విచారణ విద్యార్థులు చెప్పారు. దీంతో ఎమ్మెల్యేతోపాటు అధికారులు సైతం స్థానిక సిబ్బందికి హెచ్చరికలు చేసి పునావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

తాజాగా గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఏడుగురు విద్యార్థులు మరోసారి పరారయ్యారు. వీరిలో జ్యోతి కిరణ్, డానియల్, అఖిల్, నాగేశ్వరరావు, మహేష్, అజయ్, శశి ఉన్నారు. ప్రిన్సిపాల్ వ్యవహార శైలితో విసిగే తాము పారిపోయినట్లు చెబుతున్నారు. వెళ్లేముందుకు వీరు తల్లిదండ్రులకూ సమాచారం ఇచ్చారు. ముగ్గురు విద్యార్థులు రాత్రంగా బోయపాలెంలో ఉండి శుక్రవారం ఉదయం తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వచ్చారు. మరో నలుగురు తుర్లపాడుకు వెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన ఓ విద్యార్థి సస్పెండ్ కాగా అతని ఇంటికి వెళ్లినట్లు తెలిసిన పోలీసులు వారిని పాఠశాలకు తీసుకొచ్చారు. విద్యార్థులు పారిపోవడం ప్రిన్సిపాల్ కారణంగానేనని తల్లిదండ్రులు, విద్యార్థులు చెబుతుండగా విద్యార్థుల వ్యవహార శైలే సరిగా లేదని ప్రిన్సిపాల్ అంటున్నారు. సెప్టెంబర్ 23న ఇదే మాదిరి పదో తరగతి విద్యార్థులు గోడ దూకి పారిపోయారు. అనంతరం అధికారుల ఆదేశాలతో అంతా సవ్యంగానే జరిగిందని, దసరా తర్వాత భోజనాలు మళ్లీ సరిగా ఉండడం లేదని, బోధన కూడా అంతేనని, తమతో గదులు ఊడ్పిస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు.

విద్యార్థుల మరోసారి పరారీతో పాఠశాలను గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్ పద్మ సందర్శించారు. గతంలో ఇలాంటి ఘటనే జరగ్గా అందుకు బాధ్యులైన ఐదుగురు ఉపాధ్యాయులను అప్పుడే వేర్వేరు పాఠశాలకు బదిలీ చేశామని, ఇప్పుడు ప్రిన్సిపాల్ హనుమంతరావుతో పాటు ఉపాధ్యాయులందర్నీ ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నామని చెప్పారు. శేషగిరిబాబును ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా నియమిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ నిబంధనలకు విరుద్ధంగా మరో ప్రాంతంలో నివాసం ఉంటున్నారని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు కొంతమంది హద్దు మీరు ప్రవర్తిస్తున్నారని, వ్యసనాలకు అలవాటు పడినట్లు తమ విచారణలో తేలిందని చెప్పారు. వరుస ఘటనలకు కారణమైన 10 మంది పదో తరగతి విద్యార్థులను ఇళ్లకు పంపినట్లు తెలిపారు.

ఉచిత సిలిండర్ కోసం నమోదు అవసరం లేదు..

- అర్హతున్న అందరికీ వర్తింపు
- దీపం-2 పథకాన్ని ప్రారంభించిన

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

అర్హతున్న ప్రతి ఒక్కరికీ దీపం-2 పథకం ద్వారా నాలుగు నెలలకు ఒక సిలిండరు చొప్పున ఏడాదికి మూడు సిలిండర్లు ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గం, జిఎంసి పరిధిలోని ఏటుకూరులో జరిగిన దీపం-2 పథకం జిల్లా స్థాయి ప్రారంభోత్సవంలో కలెక్టర్‌తోపాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, జేసీ భార్గవ్‌తేజ, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారురాలు దేవరగొండ ధనలక్ష్మి ఇంటికి కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు వెళ్లి గ్యాస్ సిలిండర్ అందించి, గ్యాస్ స్టవ్‌పై తయారు చేసిన కాఫీని తాగారు. తొలుత గ్రామంలో జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకానికి ప్రత్యేకంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, యథావిధిగా గ్యాస్ సిలిండరు బుకింగ్ చేసుకోవాలని, డెలివరీ సమయంలో నగదు చెల్లిస్తే 48 గంటల్లో లబ్ధిదారుని ఖాతాలో తిరిగి జమ అవుతుందని వివరించారు. గ్యాస్ సిలిండరు బుకింగ్‌కు తొందర పడాల్సిన అవసరం లేదని, 2025 మార్చి 31వ తేదీ లోపు గ్యాస్ సిలిండరు బుక్ చేసుకున్న లబ్ధిదారులందరికి ఒక గ్యాస్ సిలిండరు నగదు బ్యాంకులో జమవుతుందని చెప్పారు. ఫిర్యాదులు, సూచనల కోసం

సిలిండర్ అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

టోల్ ఫ్రీ నంబరుకు 1967కుగానీ, కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూం ఫోన్ నం : 7396883179కుగానీ, సమీపంలో గ్రామ, వార్డు సచివాలయంలో అర్జీ అందిస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకేవైసీ పేరుతో గ్యాస్ ఎజెన్సీలు అనధికారికంగా నగదు వసూలు చేయరాదని స్పష్టంగా ఆదేశాలు జారీచేశామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అమలు చేసిన పథకాలను వివరించారు. త్వరలోనే ఆడ బిడ్డ నిధి, అమ్మకు వందనం, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, స్వయం ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జెసి మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులై ఉండి, ఆధార్, రేషన్ కార్డు గ్యాస్ కనెక్షన్‌కు అనుసంధానం చేసిన వారు ఈ పథకాన్ని అర్హులన్నారు. జిల్లాలో దాదాపు 4,22,769 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, వీరిలో అర్హతున్న వారికి ఉచితంగా గ్యాస్ సిలెండర్లు అందించటానికి ఏడాదికి రూ.200 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. నగర కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థలో 43,717 మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని తెలిపారు. సభ అనంతరం గ్యాస్ సిలెండర్ల పంపిణీకి సిలెండర్లు తరలించే ఆటోలను కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. తర్వాత ఏటుకూరులో ఇంటింటికి వెళ్లి వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కోమలి పద్మ పాల్గొన్నారు.

రేషన్ వాహనాల ఆకస్మిక తనిఖీ

అవకతవకలు గుర్తింపు - కేసు నమోదుకు తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ఆదేశం

ప్రజాశక్తి-తెనాలి

ప్రజాపంపిణీ వ్యవస్థలో అవకతకవలను ఉపేక్షించేది లేదని తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ చెప్పారు. స్థానిక చినరావూరు, ఐతానగర్ ప్రాంతాల్లో ఎమ్‌డియూ వాహనాల్లో బియ్యం పంపిణీని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చినరావూరులో 8వ నంబరు వాహనంలో రికార్డులు, స్టాకును తనిఖీ చేశారు. లబ్ధిదారుల వివరాలతో పోల్చి చూస్తే 450 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్టు గుర్తించి, నిర్వాహకులు కిరణ్‌ను నిలదీశారు. బియ్యం తమవద్దే ఉంచుకుని, లబ్ధిదారులతో వేలిముద్ర వేయించి నగదు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించి చర్యలు తీసుకోవాల్సిందిగా సివిల్ సప్లయిస్ డిటి మూర్తిని ఆదేశించారు. ఐతానగర్ షాపు నంబరు 9లో తనిఖీలు చేశారు. తహశీల్దార్ వస్తున్న సమాచారంతో షాపుకు సంబంధించిన ఎమ్‌డియు వాహనాన్ని వదిలి నిర్వాహకులు పరారైనట్లు సమాచారం. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రేషన్

రేషన్ వాహనంలో రికార్డులు పరిశీలిస్తున్న తహశీల్దార్

బియ్యాన్ని ప్రజలకు దక్కనీయకుండా అక్రమార్కులు వ్యహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. ఇలాంటి పరిణామాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అలాగే ఈనెల 4న రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ ప్రారంభించేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట సిఎస్‌డిటితోపాటు ఆర్ఐ వి.జాన్, సిబ్బంది ఉన్నారు.

ఒక మద్యం షాపు ఇచ్చేసినా ఆగని బెదిరింపులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు చల్లా సుబ్బారావు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యాపారులను బెదిరింపులకు దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, అతనిపై టిడిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నవయుగ రెస్టారెంట్ అండ్ బార్ నిర్వాహకులు పోకా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఓ ప్రైవేట్ కార్యాలయంలో బార్‌వన్ రెస్టారెంట్ నిర్వాహకులు నాదెండ్ల రంగారావుతో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. గురువారం రాత్రి చల్లా సుబ్బారావు తన అనుచరులతో కలిసి బార్ వన్ రెస్టారెంట్‌లో మద్యం సేవించి డబ్బులివ్వకుండా వివాదం సృష్టించారని, సిబ్బందిపై దాడి చేశారని చెప్పారు. మద్యం టెండర్లను ఆన్‌లైన్ విధానం ద్వారా తాము రూ.2.90 కోట్లతో 145 అప్లికేషన్లు పెట్టుకున్నామని అందులో 5 షాపులు దక్కాయని, అప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరిస్తున్నారని వివరించారు. ఒత్తిడి తట్టుకోలేక రెండ్రోజుల క్రితం ఒక షాపును వాళ్లకి ఇచ్చేశామని, అయినా తమపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. 27 కేసులు ఉండి జైలు శిక్ష అనుభవించిన వ్యక్తి తిరిగి అదేవిధంగా దాడులకు తెగబడుతున్నారన్నారు. తాము టిడిపి ఆవిర్భావం నుండి ఆ పార్టీలో ఉన్నామని, తమ పరిస్థితే ఇలా ఉంటే మిగతా వ్యాపారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పార్టీ పెద్దల అనుమతి లేనిదే ఇతని ఈ అరాచకాలు చేయలేడన్నారు. ఇటువంటి వ్యక్తికి నామినేటెడ్ పోస్టులు ఇస్తే పార్టీ పరువుపోతుందని, టిడిపి కార్యకర్తలు వ్యాపార వర్గాలు పార్టీకి దూరమవుతారని, నరసరావుపేటలో టిడిపి బలహీనమవుతుందని అన్నారు. చల్లా సుబ్బారావు పైన క్రమశిక్షణ చర్యలు తీసుకుని, పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సుబ్బారావు వ్యవహారాన్ని సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళతామన్నారు. బార్ వన్ రెస్టారెంట్ అండ్ బార్ యజమాని రంగారావు మాట్లాడుతూ చల్లా సుబ్బారావు దౌర్జన్యంపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యేను కలవమంటే ఎందుకు కలవలేదని బెదిరించాడని, బార్ పైన, ఇళ్ల పైన వచ్చి దౌర్జన్యం చేశారని తెలిపారు. ప్రాణ హాని ఉందని రక్షణ కావాలని పోలీసులను ఆశ్రయించామన్నారు.

చల్లా సుబ్బారావును అదుపులోకి తీసుకున్న పోలీసులు...

నరసరావుపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న బార్ వన్ రెస్టారెంట్ అండ్ బార్‌లో అనుచరులతో చల్లా సుబ్బారావు ఫర్నిచర్ కుర్చీలు పగలగొట్టి, గొడవ చేసి బార్ యాజమాన్యాన్ని చంపుతామని బెదిరించడం, సిబ్బందిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసిన చల్లా సుబ్బారావును అదుపులో తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పింఛన్ల పంపిణీలో సర్వర్ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారులు ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ దృష్టికి వెళ్లింది. వెంటనే విచారణ చేయాలని ఆమె డివిజన్ అభివృద్ధి అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్తిపాడు, తాడికొండ, పెదకాకాని, వట్టిచెరుకూరు, గుంటూరు రూరల్ మండలాల్లో ఎక్కువగా సర్వర్‌లు పని చేయలేదని తెలిసింది. రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం గుంటూరు జిల్లాలో 2.58 లక్షల పింఛనుదార్లుండగా 2.45 లక్షల మందికి పంపిణీ పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 2.57 లక్షల మందిఉండగా 92 శాతం పంపిణీ చేసినట్టు అధికారులు చెప్పారు. ఉదయం కొద్దిసేపు సాంకేతిక సమస్యలతో సర్వర్లు పనిచేయక ఇబ్బంది పడినా మధ్యాహ్నం నుంచి పంపిణీ ఊపందుకుందని అధికారులు చెప్పారు.

ఇందిరా గాంధి, పటేల్‌కు నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధి విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్, నాయకులు బి.చిన్న గురువులు, ఎం.వేదాద్రి, డి.జ్ఞానరాజ్ పాల్, షేక్ ఆరిఫ్, కె.లక్ష్మయ్య, జె.పాల్‌రాజ్, మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.ఏడుకొండలు ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్‌లో విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఎం.ఆనందరావు, కాశయ్య, సుబ్బారావు, శ్రీనివాసరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో షేక్ నాజ్ సిరాజ్ అధ్యక్షతన ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. నాయకులు జి.శంకర్ శ్రీనివాస్, నియోజవకర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ మాట్లాడారు. షేక్ సలాం, హరిబాబు, హనుమయ్య, బాజీ, నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా స్థానిక ఎపిఆర్‌డిసిలో ప్రిన్సిపల్ వైఎస్ఎస్ చౌదరి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఎన్‌సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ఎన్‌సిసి అధికారి డి.విజయ్‌కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ బాషా, పీడీ రామకృష్ణ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆంధ్రావతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని హిందూ కాలేజీ సెంటర్‌వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని తన ప్రాణాలు పణంగా పెట్టి 56 రోజుల పాటు నిరాహారదీక్ష చేసి, ప్రత్యేక రాష్ట్రం సాధించారన్నారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, పడాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ ఆ ఆధ్యుడు. రాష్ట్రం కోసం ప్రాముఖ్యగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాటి రెడ్డి కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా శుక్రవారం స్థానిక హైస్కూల్లో పొట్టి శ్రీరాములకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న మేయర్, తదితరులు

ప్రజాశక్తి - చేబ్రోలు

వడ్లమూడి గౌడుపాలెం ఎంపీపీ స్కూల్లో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస మూర్తి, నాగేశ్వరావు ఉమాదేవి సి ఆర్ పి అన్నామణి ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్ లోని జిల్లా వైసిపి కార్యాలయంలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నేతలు నివాళి అర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం,గుంటూరు నగర అధ్యక్షులు వనమా బాల వజ్రబాబు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకష్ణ, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త డి. వేమారెడ్డి ,మేకతోటి దయాసాగర్ ,నిమ్మకాయల రాజనారాయణ యాదవ్, మండే పూడి పురుషోత్తం, మెట్టు వెంకటప్ప రెడ్డి, కొత్త చిన్నప్పరెడ్డి, బండారు సాయి, అంగడి శీను, భగవాన్, కేసరి సుబ్బులు, స్వర్ణ పాల్గొన్నారు.

ఆతుకూరి ఆంజనేయులుకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా వాణిజ్య మండలి అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులును పలువురు వైసిపి నాయకులు శుక్రవారం సన్మానించారు. రికార్డు స్థాయిలో 34 సంవత్సరాల నుంచి అప్రతిహతంగా కొనసాగుతూ వ్యాపారస్తుల సంక్షేమం కోసం అహరహం కషి చేస్తున్న వర్తక, వాణిజ్య శ్రేష్టిగా ఖ్యాతి గడించిన ఆంజనేయులు సేవలు నిరుపమానమని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరాలు లోని ఆయన స్వగహంలో ఆతుకూరి ఆంజనేయులును ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆతుకూరి ఆంజనేయులును శాలువాతో సత్కరించి దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించారు. జిల్లా వాణిజ్య మండలి అధ్యక్షుడిగానే కాక రాష్ట్ర వాణిజ్య మండలి, మద్రాస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యనిర్వాహక సభ్యుడిగా ఆతుకూరి ఆంజనేయులు ఎనలేని సేవలు అందించారని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అభినందించారు. 34సార్లు అధ్యక్షుడిగా ఎన్నికై వర్తక వాణిజ్య విభాగంలో ఓటమి ఎరుగని నేతగా నిలవడమే ఆయన నిబద్ధతకు, నిజాయితీకి కొలమానమని పేర్కొన్నారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, మేడా సాంబశివరావు, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, పేరేచర్ల మస్తాన్‌వలి, ఆలా కిరణ్ పాల్గొన్నారు.

ఆంజనేయులును సన్మానిస్తున్న లేళ్ల అప్పిరెడ్డి తదితరులు

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL CIVIL JUDGE, (SENIOR DIVISION) NARASARAOPET.
EA No:26/2024 & 27/2024,
EP No: 13/2022 IN OS No:511/2015.

Between:
Naidu Srinivasa Rao ....Claimant/Petitioner
And
1) Kolli Apparao ...(Decree Holder)
2) Ponugoti Murali Krishna
(Judgement Debtor) Respondents.

To,
R2) Ponugoti Murali Krishna S/o Praveen Chowdary, Hindu, aged about 42 years, Business, Vishnukundi Nagar, Main Lane, Vinukonda town, Mandal and JCJC, Palnadu District.

సదరు పై నెం. ఇ.పి నందు పిటీషనర్ మీపై పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున మీరు ది.18-11-2024 ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది:ది.18-11-2024

ఇట్లు.
చంద్ర రాజేశ్వరరావు, న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.పి. 8/2024

బిట్వీన్ :
Narayanam Venkata Siva Naga Lakshmi & anothers .... పిటీషనర్స్
ఎదిరి
Peppakayala Durga Prasad & others .... రెస్పాండెంట్స్

To,
R1) peppakayala Durga Prasad S/o Not known, 2nd floor, Sudha Nilayam, near New Govt. Hospital, Tenali.
R6) Karnati Tulasi, W/o Mahesh, Near Water Tanks, Gouda Colony, Pragada Kotaiah Nagar, Tenali.
R7) Rathalavath Sirisha, W/o Bala Krishna Nayk, D.No. 20-15-56, 1st Floor, Kondavari Street. Chinaravuru Tenali.
R9) Mudavath Ramana Nayak, S/o Not known, D.No. 20-15-56, 1st Floor, Kondavari Street. Chinaravuru Tenali.
R10) Kollipara Anusha, D/o Late Rama Rao, D.No. 2-9-23, Kollipara Rama Rao Nilayam, Chinaravuru, Tenali.
R11) Boppudi Rekha Bhagavathi W/o Anji, D.No.1-31/C, Mallampet.

పై నెంబరు పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంటు పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 4-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: ది.04-11-2024

ఎం.పి.భీమేశ్వర్,
పిటీషనర్ తరపు అడ్వకేటు,
తెనాలి. సెల్ నెం. 9133331157

ప్రకటన

నా క్లయింట్స్ అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నూతక్కి, గ్రామ కాపురస్తులు బోళ్ళ సత్యనారాయణ రెడ్డి, తండ్రి : (లేటు) నాగిరెడ్డి, బోళ్ళ ప్రశాంతి, భర్త : శ్రీకర్‌రెడ్డి వారల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్స్ బోళ్ళ సత్యనారాయణరెడ్డి గారికి నెం.3530/1982 రుగా రిజిస్ట్రేషన్ కాబడిన దస్తావేజు రీత్యా మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామంలోని సర్వే నెం.138, 139, 140ర్లు దాఖలా భూమిపై ఏకఖండముగా యున్నట్టి య.0-58ట్లున్నూ, బోళ్ళ ప్రశాంతి భర్త :శ్రీకర్ రెడ్డి గారికి నెం. 1043/2003 ర్లుగా మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామంలోని సర్వే నెం.138, 139, 140 ర్లు దాఖలా భూమిపై ఏకఖండముగా యున్నట్టి య. 1-00ట్లున్నూ, సంక్రమించబడి సమస్త హక్కులతో అనుభవించు చున్నారు.

సదరు భూములకు సంబంధించి మంగళగిరి మండల రెవిన్యూ వారి కార్యాలయములో వారల పేర్లుకు మార్పు చేసుకొనుటకు (మ్యుటేషన్ చేసుకొనుటకు) దరఖాస్తు చేసుకొని యున్నారు. సదరు భూములకు వారల పేర్లను మండల రెవిన్యూ వారి కార్యాలయములో మార్పు చేసుకొనుటకు ఎవరికైనా అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని, హక్కులుగాని, వున్న యెడల యీ ప్రకటన తేదీ నుండి 10 రోజులు లోగా లిఖిత పూర్వకముగా తగిన ఆధారములతో రిజిష్టరు పోస్టు ద్వారా (తిరుగు రశీదు) తెలియ పరచ వలయును. తదుపరి వచ్చు ఆక్షేపణలు గాని, అభ్యంతరములుగాని నా క్లయింట్స్‌కు ఏవిధముగానూ వర్తింపజాలవు అని తెలియపర్చడమైనది.

బోళ్ళ సత్యనారాయణ రెడ్డి గారి ఆస్తి వివరం :

షెడ్యూలు : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామంలోని సర్వే నెం. 138, 139, 140ర్లు దాఖలా భూమిపై ఏకఖండముగా యున్నట్టి య.0-58ట్లు భూమికి హద్దులు :
తూర్పు : బోళ్ళ శివశంకర రెడ్డి గారి భూమి హద్దు.
దక్షిణం : బొమ్మారెడ్డి వేమనారాయణ రెడ్డిగారి భూమి హద్దు
పడమర : సర్కారు డొంక
ఉత్తరం : బోళ్ళ ప్రశాంతి గారి భూమి.

షెడ్యూలు : బోళ్ళ ప్రశాంతి, భర్త: శ్రీకర్ రెడ్డి గారి ఆస్తి వివరం :

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, మంగళగిరి మండలం, రామచంద్రాపురం గ్రామంలోని సర్వే నెం. 138, 139, 140 ర్లు దాఖలా భూమిపై ఏకఖండముగా యున్నట్టి య. 1-00ట్లు భూమికి హద్దులు:
తూర్పు : జాయింటు మోటు కాలువ హద్దు.
దక్షిణం : బోళ్ళ శివ శంకర రెడ్డి భూమి కొంతవరకు, బోళ్ళ సత్యనారాయణ రెడ్డి గారి భూమి కొంతవరకు
పడమర : సర్కారు డొంక హద్దు
ఉత్తరం : 5 లింకుల వెడల్పుగల జాయింటు ఎలక్ట్రిక్ మోటారు బావి నీటి కాలువ మరియు బోళ్ళ సత్యనారాయణ రెడ్డి గారి మరియు బోళ్ళ జగదీష్ బాబు గార్ల భూములకు వెళ్ళు కాలువ హద్దు.

ఎమ్.హెచ్.వి.డి.కుమార్, బి.కాం. ఎల్.ఎల్.బి
అడ్వకేట్
ఎమ్.ఎ.ఎమ్. వీధి, కొత్తపేట,
విజయవాడ-520001,
ఫోన్ : 6305406215

ప్రకటన
మహారాజశ్రీ గురజాల సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి. నెం. 47/2024

బిట్వీన్ :
షేక్ జాని .... పిటీషనర్
వర్సెస్
మక్కెన నాగమల్లేశ్వరరావు, వగైరాలు .... రెస్పాండెంట్స్

టు :
1) మక్కెన నాగమల్లేశ్వరరావు కేరాఫ్ దేవాస్ ఆటో ఫైనాన్స్, జి.వి.మహల్ ఎదురు, మెయిన్‌రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, మండలం, పల్నాడుజిల్లా.
2) చట్టు సత్యనారాయణ @ సత్యం, కేరాఫ్ దేవాస్ ఆటో ఫైనాన్స్, జి.వి.మహల్ ఎదురు, మెయిన్‌రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, మండలం, పల్నాడుజిల్లా.
3) దొండేటి శ్రీనివాసరెడ్డి, కేరాఫ్ దేవాస్ ఆటో ఫైనాన్స్, జి.వి.మహల్ ఎదురు, మెయిన్‌రోడ్డు, పిడుగురాళ్ళ టౌన్, మండలం, పల్నాడుజిల్లా.
4) దాచ్చెపల్లి పూర్ణచంద్రరావు, ఆంధ్రాబ్యాంకు బజార్ ఎదరు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.
5) పొట్లపల్లి నాగిరెడ్డి, కేరాఫ్ శివశంకర్ రెసిడెన్స్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఏరియా, జానపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
6) గుర్రం వెంకటేశ్వర్లు, తండ్రి నరసింహారావు, పాత గణేశునిపాడు వాటర్‌ప్లాంట్ వద్ద, మెయిన్‌రోడ్డు, పిడుగురాళ్ళ.
7) ఓలేటి సుబ్బారావు, తండ్రి వెంకటేశ్వర్లు, ఆర్/ఓ పాత గణేశునిపాడు, కిరాణా వ్యాపారం, పిడుగురాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
8) షేక్ విప్పర్ల సైదా, కేరాఫ్ సైదా సైకిల్‌షాపు, మెయిన్‌రోడ్డు, రెడ్డిగూడెం, రాజుపాలెం మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 11-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: ది.11-11-2024

బత్తుల దాసు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
పిడుగురాళ్ళ, పల్నాడుజిల్లా.
సెల్ నెం.9290527827

అపరిచిత ఫోన్ కాల్స్‌పై జాగ్రత్త వహించండి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇంటి స్థలాలు, ఖాళీ స్థలాలు పన్నులను ఆన్ లైన్ ద్వారా చెల్లించాలంటూ వస్తున్న అపరిచిత ఫోన్ కాల్స్ నమ్మొద్దని తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శుక్రువారం ప్రకటన విడుదల చేసారు. గుర్తు తెలియని వ్యక్తులనుంచి వస్తున్న కాల్స్ గమనించి కమిషనర్, రెవెన్యూ లేదా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పరిచయంలేని వ్యక్తులనుంచి స్కామ్ ఫోన్ కాల్స్ వస్తున్నాయని, పురప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని పెనుమూలిలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో షేక్ నాగ అనే వ్యక్తికి చెందిన పూరిల్లు అగ్నికి ఆహుతి అయింది. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని స్థానికులు తెలిపారు. దాదాపు లక్ష యాభై వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిసినది. తెనాలి నుండి వచ్చిన అగ్నిమాపక వాహనం మంటలకు అదుపు చేసింది.స్థానిక తాహశీల్దార్ ఐ సునీత బియ్యం మరియు నిత్యవసర వస్తువులు అందించే ఏర్పాటు చేశారు.

పంటకాల్వలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ప్రజాశక్తి - కొల్లిపర : ట్రాక్టర్ అదుపుతప్పి పంట కాలువలోనికి దూసుకెళ్లగా డ్రైవరు తీవ్ర గాయాల పాలైన ఘటన శుక్రవారం కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో నెలకొంది. పోలీసుల కథనం ప్రకారం గుంటూరుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కట్ట శివ మున్నంగి కృష్ణానది లో ఇసుక కోసం ట్రాక్టరు వేసుకుని వస్తుండగా మున్నంగి గ్రామం వద్దకు రాగానే అదుపు తప్పి పంట కాలువలోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. క్షతగాత్రుడు శివాను చికిత్స నిమిత్తం 108ద్వారా తెనాలి వైద్య శాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసలు తెలిపారు.

ఉండవల్లి సెంటర్లో గొడవ

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్లో శుక్రవారం రాత్రి నూడిల్స్ బండి దగ్గర గొడవ జరిగింది. బండి యజమానికి, కొంతమంది యువకులకు డబ్బులు ఇచ్చిపుచ్చుకునే దగ్గర మాటా మాటా పెరిగి గొడవకు దిగారు. ఈ ఘటనలో నూడిల్స్ బండి యజమాని రాజుకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనలో పాల్గొన్న యువకులపై కేసు నమోదు చేసినట్లు తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు తెలిపారు. బాధితుడు రాజును విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

ప్రజాశక్తి -తాడికొండ

గుర్తుతెలియని వాహనం ఢీకొని గాయాలపాలై జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న యువకుడు పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. తాడికొండ సిఐ కె వాసు తెలిపిన వివరాల ప్రకారం అమరావతి మండలం ఉంగుటూరు గ్రామానికి చెందిన సాల్మన్ రాజు (26) గుంటూరులో డ్రైవర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 30వ తారీఖున ఉంగుటూరు నుంచి గుంటూరు వెళ్లి పని ముగించుకొని తిరిగి రాత్రి ఉంగుటూరు చేరుకునే సమయంలో మోతడక గ్రామ శివారు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనింది. ఈ ఘటనలో సాల్మన్ రాజు తలకు తీవ్ర గాయం కాగా 108 ద్వారా జిజిహెచ్ చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జ సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సరావుపేటకు చెందిన మల్లెల వీరాంజినేయులు(35) పిడుగురాళ్ళ పట్టణంలో దీపావళి సందర్భంగా దీపావళి దుకాణం ఏర్పాటు చేశాడని పండుగ అనంతరం శుక్రవారం తెల్లవారుజామున నర్సరావుపేటకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పై నుండి ప్రమాదవుశాత్తు పడిపోయాడని తలకు తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలికి వెళ్ళి మృత దేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలియజేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి-ఈపూరు

వివాహిత అనుమాన స్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఈపూరు మండలం ఇనుమెళ్ళ గ్రామంలో బుధవారం జరిగింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పిడుగురాళ్లకు చెందిన బత్తుల నరసింహారావు కుమార్తె భూలక్ష్మి (35)కి ఇనుమెళ్ళ గ్రామానికి చెందిన చవల పాపయ్య కుమారుడు సుబ్బారావుతో 15ఏళ్ళ క్రితం వివాహమైనది. వారు ఇప్పటి వరకు బాగానే ఉన్నప్పటికీ ఇటీవల తరచు గొడవలు పడుతున్నారు. భూలక్ష్మి మరుదులు రాముడు, లక్ష్మణుడు, మామ గొడవలు పడి దాడులు చేసేవారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఇరువురి మధ్య గొడవ జరిగి మృతి చెందని భూలక్ష్మి తండ్రి ఫిర్యాదు చేశారు. తనే ఉరి వేసుకొని మృతి చెందిందని భర్త బంధువులు అంటున్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు గోపి, వెంకీ ఉన్నారు. ఈపూరు ఎస్ఐ ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

పల్నాడుకు 5న రైతు ప్రచార జాతా

- అదేరోజు సదస్సు - 26న కలెక్టరేట్ వద్ద ధర్నా
- జయప్రదానికి రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తూనే రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం యత్నిస్తోందని రైతు సంఘాల నాయకులు విమర్శించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా 550 రైతు సంఘాలతో దేశ వ్యాప్తంగా ఈ నెల 26న అన్ని కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 5న నరసరావుపేట రానున్న ప్రచారజాత ఆధ్వర్యంలో అవ్వారు భావన్నారాయణ భవన్‌లో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని అవ్వారు భవన్నారాయణ భవన్‌లో అఖిలపక్ష రైతు, కౌలురైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏపూరి గోపాలరావు, యు.రాము మాట్లాడుతూ 5న జరిగే సదస్సులో అఖిల భారత రైతు సంఘం నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, వై.కేశవరావు, ప్రసాద్ పాల్గొంటారని, జాతాను ఘన స్వాగతం పలుకుదామని చెప్పారు. రైతును రక్షించండి.. వ్యవసాయాన్ని కాపాడండి.. అనే నినాదంతో సాగే ఉద్యమాలను ప్రజలంతా బలపర్చాలన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన ఉద్యమానికి దిగివచ్చిన మోడీ ప్రభుత్వం ఆ సందర్భంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. మతతత్వ విధానాలను రెచ్చగొడుతూ మతోన్మాద రాజకీయాలను చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా జమిలి ఎన్నికలకు పూనుకుంటోందని విమర్శించారు. నాగార్జునసాగర్ కుడి కాల్వ ఆయకట్ట పరిధిలోని కాల్వలకు ఐదేళ్లలో మరమ్మతులేమీ చేయలేదని, దీంతో కాల్వ కట్టలు దెబ్బతిన్నాయని, కాల్వల మధ్యలో కంపచెట్లు, పిచ్చి చెట్లు పెరగటం వల్ల నీరు సరిగా పారడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరందక బీడుగా మారుతున్నాయన్నారు. జిల్లాలోని 155 లిఫ్ట్ ఇరిగేషన్లు మరమ్మతులకు గురై రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు. ఎరువులపై రాయితీలు ఎత్తివేసి కేంద్రం పెనుబారం మోపిందన్నారు. పగటిపూట వ్యవసాయానికి నాణ్యమైన 9 గంటల విద్యుత్ ఇవ్వాలని, ఎరువులు పురుగు మందులపై రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం దాసోహమైందని, కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సాగే ఉద్యమాల్లో అన్ని రంగాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి వి.వెంకట్, నాయకులు సత్యనారాయణ, రంగయ్య, శ్రీహర్ష, సైదా, పల్నాడు రైతు కన్వీనర్ కె.నవజ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ హుస్సేన్, గాంధీ స్మారక సమితి జిల్లా కార్యదర్శి ఇ.గోపీచంద్ పాల్గొన్నారు.

అచ్చంపేట పంచాయతీ కార్యాలయం వద్ద నిరీక్షిస్తున్న లబ్ధిదార్లు

పింఛన్ల పంపిణీలో సాంకేతిక సమస్యలు

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రతినెలా ఒకటో తేదీన మంజూరు చేసే సామాజిక పింఛన్లు శుక్రవారం సాంకేతిక లోపంతో ఆలస్యమయ్యాయి. మండలంలో 8811 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఉదయం నుండి 10 గంటల వరకు 30 శాతం మందికే సిబ్బంది అందించగలిగారు. సర్వర్ మొరాయించడంతో లబ్ధిదారులు అచ్చంపేట పంచాయతీ కార్యాలయం వద్ద నిరీక్షిస్తూ కూర్చున్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి సర్వర్ రావడంతో సాయంత్రం ఐదు గంటలకు 7950 (91 శాతం) మందికి పింఛన్లు అందించినట్లు ఎంపిడిఒ కె.శ్రీనివాసరావు తెలిపారు.

ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థిని

ప్రజాశక్తి - కారంపూడి

ప్రయాణ ఖర్చులకు విద్యార్థిని ఆర్థిక సాయం చేస్తున్న ఉపాధ్యాయుడు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-17 ఖోఖో బాల, బాలికల జిల్లా జట్ల ఎంపికలు పల్నాడు జిల్లా నకరికల్లు జెడ్‌పి పాఠశాలలో ఇటీవల నిర్వహించగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల 9వ తరగతి విద్యార్థిని రాంపాటి నాగశ్రీ లక్ష్మి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం విజయ లలిత తెలిపారు. 2, 3, 4 తేదీల్లో అనకాపల్లి జిల్లా తుమ్మపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు నాగశ్రీ లక్ష్మీ ప్రాతినిధ్యం వహించనున్నట్లు పిఇటి చిన్న రత్తయ్య తెలిపారు. క్రీడాకారిణి ప్రయాణ ఖర్చులకు ఉపాధ్యాయులు హనుమంతురావు ఆర్థిక సాయం అందించి అభినందించారు.

మద్యం విక్రయాల్లో అదనంగా ఒక్క రూపాయి తీసుకున్నా కఠిన చర్యలు

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్ షాపులు నిర్వాహకులు ఎంఆర్‌పి ధరల కంటే అధిక రేట్లు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ ఎన్.వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఎవరైనా ఎంఆర్‌పికి మించి ఒక్క రూపాయి ఎక్కువగా అమ్మినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

పోలీస్ స్టేషన్ వద్ద దీపావళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో దీపావళి వేడుకలు చేశారు. రూరల్ సిఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ వద్ద పోలీసుల టపాసులు కాల్చారు. ఇదిలా ఉండగా దీపావళి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన బదిరుల ఆశ్రమం పాఠశాల విద్యార్థులకు పల్నాడు జిల్లా ఎస్పీ కె. శ్రీనివాసరావు భార్య కుమారి గురువారం టపాసులు అందచేశారు. సుమారుగా 30 మందికి బాణసంచాను పంపిణీ చేశారు. పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

'లంచం ఇవ్వనందుకే సిఐ, ఎస్ఐ అలా చేశారు'

దీపావళి రోజున బాణసంచా అమ్ముకోకుండా ఇబ్బంది పెట్టారని వ్యాపారి ఆరోపణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మాట్లాడుతున్న వ్యాపారి ప్రదీప్

లంచం ఇవ్వలేదనే విషయాన్ని మనసులో పెట్టుకుని మరో రకంగా తమను పోలీసులు ఇబ్బందులు పెట్టారని అన్నపూర్ణ క్రాకర్స్ అయజమాని ప్రదీప్ ఆరోపించారు. ఈ మేరకు స్థానిక జాతీయ రహదారి పక్కన బాణసంచా గోదాము-రిటైల్ షాపులో విలేకర్లతో మాట్లాడారు. పోలీసులు అడిగిన మామూలు, ఇతర ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేశామని, లంచం అడిగారని, అది ఇవ్వలేదని తాను వ్యాపారం చేసుకోనివ్వలేదని చెప్పారు. గురువారం ఉదయం ఎవరిదో ఫోన్ పోయిందనే వంకతో రూరల్ సిఐ సుబ్బనాయుడు, ఎస్ఐ అనిల్‌కుమార్ తమ షాపు వద్దకు వచ్చి గుమస్తాలను, కొనుగోలుదార్లను భయభ్రాంతులకు గురి చేశారని, 11 గంటలప్పుడు తమ వద్ద పనిచేసే ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. పైగా 'నువ్వు వ్యాపారం ఎలా చేస్తావో చూస్తాం' అన్నారని తెలిపారు. పట్టణంలో 10-15 బాణసంచా దుకాణాలు ఉండగా వీటిల్లో కొన్నింటికి లైసెన్సులు లేవని, అయినా పోలీసులు పట్టించుకోలేదని అన్నారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడంపై ఎమ్మెల్యే పుల్లారావు, డీఎస్పీ, ఎస్పీతో మాట్లాడినా సాయంత్రం నాలుగు గంటల వరకూ స్టేషన్‌లోనే ఉంచారని, దీంతో షాపును మూసేయాల్సి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. దీపావళి మందుల క్రాకర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగానూ తాను పనిచేశారని, ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని అన్నారు. సిఐ, ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి రూరల్ సిఐ స్పందిస్తూ క్రాకర్స్ కొనేవారి వల్ల ట్రాఫిక్ ఎక్కువైందని, దీన్ని నియంత్రిస్తుండగా తమ వద్దకు గుంటూరుకు చెందిన ఆటో డ్రైవర్ అప్పలకొండ భూపతి వచ్చి తన సెల్‌ఫోన్ పోయిందని చెప్పారని, షాపు యజమానికి చెప్పినా పట్టించుకోకుండా బౌన్సర్లతో నెట్టించినట్లు చెప్పారని అన్నారు. ఈ విషయం అడగడానికే తాము షాపు జయమాని వద్దకు వెళ్లామని, ఆయనేదేదో మాట్లాడారని అన్నారు. దుకాణంలో వచ్చిపోయేవారికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించి తాము వచ్చామని, ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని చెప్పారు.

డాక్టర్ వసంతరాయను సత్కరిస్తున్న సిబ్బంది

జంక్ ఫుడ్ తినొద్దు

- డాక్టర్ వసంతరాయ
- కె-రిడ్జ్ ఇంటర్‌నేషనల్ స్కూల్లో కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కౌమార దశలో ఉన్న యువత తప్పనిసరిగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చెన్నారెడ్డి హాస్పిటల్ 'మా' ఫెర్టిలిటీ ఐవిఎఫ్ సెంటర్ వైద్యులు వసంతరాయ అన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని కె-రిడ్జ్ పాఠశాలలో బాలికలకు కౌమార దశపై అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. బాలికలకు కౌమార దశలో వచ్చే మార్పులు, ఆరోగ్యం పట్ల తీసుకోవాలాల్సిన జాగ్రత్తలను వివరించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. బాలికలను వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో రక్తహీనత ఒకటని, దీన్ని అధిగమించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలని, మనం రోజువారీ తీసుకునే ఆహారంలో కాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్డు విధిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికలకు కౌమార దశ యొక్క ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. వైద్యుల సూచనలు పాటించి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపాల్ జి.బర్నబాస్, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, స్కూల్ అకాడమిక్ కో-ఆర్డినేటర్ పుట్ట హేమంత్ పాల్గొన్నారు.

సిపిఎం మాజీ సర్పంచ్ వీరాస్వామికి నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యవసాయ కూలీల సమస్యలపై వీరాస్వామి అలుపెరుగని పోరాటం చేశారని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. మండలంలోని రెంటపాళ్ల మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు పల్లం వీరాస్వామి వర్ధంతి సభ వీరాస్వామి స్తూపం వద్ద నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా చలమయ్య మాట్లాడుతూ వీరస్వామి సుదీర్ఘకాలం పార్టీ సభ్యులుగా ఉన్నారని, గ్రామంలో జరిగిన అనేక పోరాటాల్లో ముందు నిలబడ్డారని చెప్పారు. 1983లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం తరపున పోటీ చేసి గెలిచారని, ఆ కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేయడంతోపాటు పలు సమస్యలను పరిష్కరించారని చెప్పారు. గ్రామంలో ఆయన కుమారుడు శ్రీనివాసరావు, కోడలు కూడా సిపిఎంలో క్రియాశీలకంగా పని చేయడంలో ఆయన ప్రోత్సాహం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు,నాయకులు ఎం.నరసింహారావు, డి.నాగేశ్వరరావు, బి.రామారావు, భగత్, అనూష, సుజాత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ట్రూ అప్ ఛార్జీల బాదుడు నిలుపుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అని ప్రచారం చేసి నేడు ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై 6,072 కోట్లు భారాల మోపటం మీకు తగునా అని తెలుగుదేశం ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రశ్నించారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి సెంటర్లో ప్రజలపై భారాలు మోపుతున్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు నేడు మాట తప్పి ప్రజలపై భారాలు వేయటం తగదన్నారు. పెంచిన చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో బషీర్బాగ్ ఉద్యమం చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎప్పుడో నాలుగు సంవత్సరాల క్రితం వాడిన కరెంటుకు అధిక చార్జీల పేరుతో నేడు ప్రజల నుండి వసూలు చేయడం ఎన్నుకున్న ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ ఛార్జీలతో అటు వినియోగదారులతో పాటు ఇటు చిన్న పరిశ్రమ అధిపతులు కూడా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ట్రూ ఆఫ్ పేరుతో భారలు మొత్తం సరైనది కాదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, విద్యుత్ బారాలు, ప్రజలకు నష్టం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొంతి రెడ్డిశ్రీనివాస కుమారి, కొట్టే కరుణాకర్ రావు, వేముల దుర్గారావు, డివి భాస్కర్ రెడ్డి, విశాస్త్రి, విజయ్ బాబు, ఫిరోజ్, ఎండి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి సెంటర్‌లో నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా సుందరాచారి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రముఖ న్యూరాలజీ ప్రొఫెసర్ ఎన్.వి.సుందరాచారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం నుంచి బదిలీపై ఆయన గుంటూరు వచ్చారు. గతంలో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో న్యూరాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సీనియర్ న్యూరాలజిస్టుల్లో ఆయన ఒకరు. మెడికల్ కళాశాలకు చెందిన పలువురు ప్రొఫెసర్లు, ఇతర అధికారులు ఆయనన్ను మర్యాద పూర్వకంగా కలసి వివిధ అంశాలపై చర్చించారు.

మహిళలపై దాడులు అరికట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామా రావు కోరారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి మేక అ మరా రెడ్డి భవన్లో దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి అధ్యక్షతన సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, పెట్రోల్ దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి నివారణకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలని, వాటిని పగడ్బందీగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులకు బిజెపి ప్రచారం చేస్తున్న సనాతన ప్రచారం కూడా ఒక భాగం అని చెప్పారు. లౌకిక తత్వానికి ప్రతీకగా నిలిచి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు మతతత్వ పార్టీల చెంత జారటం ఆందోళనకరమని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యవసర సరుకులు ధరలతో పాటు కూరగాయలు ధరలు కూడా చుక్కలు నడుపుతున్నాయని విమర్శించారు. పెంచిన ధరలు దించటానికి ఈ ప్రభుత్వం పని చేయాలని కోరారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతునిస్తుందని ప్రకటించారు. కార్మికులకు న్యాయంగా రావలసిన బకాయిలను యాజమాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశా రూ. నేషనల్ ట్రిబనల్ కోర్ట్, హైకోర్టు తీర్పు ఇచ్చిన యాజమాన్యం అమలు జరపక పోవడం దుర్మార్గమన్నారు. అధిక ధరలపై జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రచార కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కొట్టే కరుణాకర్ రావు, దుర్గారావు పాల్గొన్నారు.

వివాదంలో మాజీ మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ మంత్రి మేరుగ నాగార్జున వివాదంలో చిక్కుకున్నారు. నాగార్జున తన కుమారుడికి ఉద్యోగం, తనకు కాంట్రాక్టులు ఇప్పిస్తానని తనను మోసం చేశారని పద్మావతి అనే మహిళ శుక్రవారం తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను మాయ మాటలతో లోబరుచుకుని తన వద్ద రూ.90 లక్షలు తీసుకున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇచ్చిన డబ్బులు అడుగుతుంటే తనను బెదిరిస్తున్నారని విశాఖ జిల్లాలో ఒక టీచరును స్లోపాయిజన్ ఇచ్చి చంపామని నిన్ను కూడా అలాగే చంపుతానని నాగార్జున పిఎ తనను బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తనకు న్యాయం చేయాలని కోరారు.

నేను ఏ తప్పూ చేయలేదు... విచారణకు సిద్ధం

తాడేపల్లిలో పద్మావతి అనే మహిళ తనపై నిరాధారమైన ఆరోపణ లతో ఫిర్యాదు చేశారని, తాను ఎటువంటి విచారణకు అయినా సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి మెరుగు నాగార్జున తెలిపారు. గుంటూరులో శుక్రవారం సాయంత్రం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆ మహిళతో తనకెలాంటి సంబంధం లేదన్నారు. ఆమె దగ్గర తాను ఎటు వంటి సొమ్ములు తీసుకోలేదన్నారు. ఆమెను తాను ఎప్పుడు కలిసి మాట్లాడలేదన్నారు. పద్మావతి ఆరోపణలపై విచారణ చేసి ఆమె వెనుక ఎవరు ఉన్నారో విచారణ చేసి జిల్లా ఎస్పిని కలిసి కోరనున్నట్టు తెలిపారు. ఆమె తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, తాను ఎలాంటి టెస్ట్‌లకైనా సిద్ధమన్నారు. అనంతరం ఆయన మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డితో కలిసి జిల్లా ఎస్పిని కలిసి పద్మావతి ఆరోపణలపై విచారణ చేయాలని కోరారు.

ఎసిసి భూముల్లోనే పేదల దీపావళి

సమస్య పరిష్కరించే వరకూ పోరాటం - 6వ రోజుకు ఆందోళన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఐక్య పోరాటాల ద్వారానే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల న్యాయమైన పోరాటం విజయవంతం అవుతుందని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు తెలిపారు. కోర్టుల తీర్పుల ప్రకారం తమకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం కోసం కార్మికులు చేస్తున్న పోరాటం శుక్రవారం నాటికి ఆరో రోజుకు చేరింది. భూములు స్వాధీనం చేసుకున్న కార్మికులు పక్కాగా అందులో ఇల్లు నిర్మించుకోవాలని దుర్గారావు కోరారు. న్యాయంగా రావాల్సిన బకాయిలు అడుగుతుంటే అక్రమంగా అధికారులు కేసులు బనాయించడం అన్యాయమని చెప్పారు. యాజమాన్యం స్పందించకుంటే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, రాజకీయ పార్టీల మద్దతు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీపావళి పండుగను కూడా కార్మికులు తాము తాత్కాలికంగా వేసుకున్న గుడిసెల వద్ద జరుపుకున్నారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు స్టీవెన్, రమాదేవి, నాగేశ్వరరావు, అంకయ్య, జానీ, గురవయ్య, కోటేశ్వరరావు, శారమ్మ,పిచ్చయ్య, సూరి, సుబ్బారావు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కళ్లం కాలేజీలో వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

కల్లం ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం కళాశాల వ్యవస్థాపకులు కళ్లం హరనాధరెడ్డి 89వ జయంతి సందర్భంగా కళాశాల ఆవరణలోని కళ్లం హరనాధరెడ్డి స్మృతి వనంలో కళ్లం గ్రూపు సంస్థల ఛైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి అంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బందికి కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యపరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ మెడికల్ క్యాంప్‌ను డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల సిబ్బంది శేఖర్‌బాబు, ప్రత్యూష డెంటల్ వైద్య సిబ్బంది డాక్టర్ నసీమా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, వివిధ డిపార్ట్‌మెంట్ల హెచ్‌ఒడిలు, కళాశాల ఏఒ కళ్లం నవ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో, ప్రజాగళం పాదయాత్రలో ఊరూరా తిరుగుతూ ప్రచారం నిర్వహించిన చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అధికారం వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ సంక్షేమ బోర్డు పునరుద్ధరించడంలో ఏ మాత్రం శ్రద్ధ లేకపోవడం భవన నిర్మాణ కార్మికులను వంచించడమేనని అన్నారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఇసుక బ్లాక్‌మార్కెట్ అరికట్టాలని చెప్పినా ఏమాత్రం అమలు కావట్లేదని, బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతూనే ఉందన్నారు. భవన నిర్మాణ రంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే ఇసుక అందరికీ అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. చంద్రన్నబీమా పనిచేసే కార్మికులందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు దీవెనరావు, డి కోటేశ్వరరావు, షేక్ ఖాసిం వలి, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు

త్వరలో రాజధాని రైతు అభివృద్ధి కమిటీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులు, రైతు కూలీలు, అసైన్డ్ రైతులు తదితరుల సమస్యలు, కేసుల పరిష్కారానికి త్వరలో రాజధాని రైతు అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని రైతు జెఎసి నాయకులు బెల్లంకొండ నరసింహారావు చెప్పారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపధ్యంలో రాజధాని రైతు జెఎసిని కొనసాగించాలా, కొత్తగా మరో కమిటీని ఎన్నుకోవాలా అమరావతి ఉద్యమానికి సంబంధించి న్యాయ పోరాటానికి సేకరించిన సొమ్ము ఖర్చుల నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం రాజధాని ప్రాంతం తుళ్లూరులోని హెచ్ ఎస్ ఆర్ కల్యాణ మండపంలో రైతు జెఎసి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కమిటీ ల ఎంపికతో పాటు పలు అంశాలపై రైతుల మధ్య ఏకాభిప్రాయం సాధ్య పడలేదు. దీంతో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి రైతు అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేస్తామని నరసింహారావు చెప్పారు. న్యాయపోరాటం కోసం రైతు జెఎసికి రూ 12 కోట్లు వచ్చాయని ,వాటిలో రూ 2 కోట్లు విదేశాలలో ఉన్న తెలుగువారు ఇవ్వగా మిగిలిన రూ 10 కోట్లు రైతుల నుంచి సమకూరాయని చెప్పారు. రైతు సమస్యలపై సిఆర్‌డిఎ కమిషనర్‌తో శుక్రవారం మరోసారి చర్చించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు,మహిళలు పాల్గొన్నారు.

కర్రసాములో కెఎల్‌పి విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజిలోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కర్రసాము పోటీలలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపారని స్కూల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. గుంటూరు పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో అక్టోబర్ 27న నిర్వహించిన ఇండియన్ సిలంబం ఫెడరేషన్ వారు నిర్వహించిన పోటీల్లో కెఎల్‌పి విద్యార్థులు 17 సంవత్సరాల లోపు విభాగంలో దాదాపు 800 మంది పాల్గొన్నారన్నారు. వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో ఆర్.డార్విన్, సిహెచ్.చైతన్య, ఎం.మోక్షిత్, ఎం.యశ్వంత్‌కుమార్ బంగారు పతకం సాధించారన్నారు. 14 సంవత్సరాల లోపు విభాగంలో బి.సూర్య, బి.లిఖిత్ హర్ష, నాగ అనుదీప్, ఆర్.తేజేశ్వర్, కె.సహస్ర రజిత పతకం సాధించారన్నారు. అలాగే 11 సంవత్సరాల లోపు విభాగంలో సిహెచ్.సాత్విక్ బంగారు పతకం, యన్.రేవంత్ రజిత పతకం, ఎన్.వసంత కాంస్య పతకం సాధించారన్నారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు ఈ ఆటలో పాల్గొనాలని సూచించారు. ప్రిన్సిపాల్ జి.రత్తయ్య మాట్లాడుతూ పూర్వ కాలం నాటి ఈ క్రీడలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వటం వల్ల ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

గెలుపొందిన విద్యార్థులతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ వేద హాస్పిటల్ సౌజన్యంతో నరసరావుపేట పట్టణంలోని నిమ్మతోట శ్రీ సిల్మన్ మెమోరియల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో ఎమ్‌డి ఫిజిషియన్ డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొని బిపి, షుగర్, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, తలనొప్పి, గుండె సమస్యలు, రక్తహీనత వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా పరీక్షలు, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెలా మొదటి ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

4న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 4 వ తేదీ సోమవారం నిర్వహిస్తామని కమిషనర్ వేణుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

లేఅవుట్లును పరిశీలిస్తున్న గృహ నిర్మాణ శాఖ అధికారులు

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా గృహనిర్మాణ శాఖ పీడీ సత్యం వేణుగోపాల్ ఆదేశించారు. మండలంలోని ధూళిపాళ్ల, గుడ్లూరు సమీపంలో ఉన్న లే అవుట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. డిఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ సుబ్బారావు పాల్గొన్నారు.

శనగలో అధిక దిగుబడులు సాధించండిలా..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

శనగ పంట సాగులో అధిగ దిగుబడులు సాధించడంపై మండలంలోని పసుమర్రులో శుక్రవారం క్షేత్రస్థాయి ప్రదర్శన ద్వారా డిడిఎ ఎం.శివకుమారి, మండల వ్యవసాయాధికారి టి.శ్రీలత వివరించారు. దుక్కిలో కాంప్లెక్స్ ఎరువులకు బదులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రెండున్నర బస్తాలు వాడాలని చెప్పారు. బయో ఎరువులైన విఎఎం, పిఎస్‌బి, రైజోభియం కల్చర్ చేసే విధానం, ఉపయోగాలను వివరించారు. పత్తితో కంది, అంతర పంటలను సాగు చేసిన పొలాలను పరిశీలించారు. ఆకుమచ్చ తెగులు నివారణపై వివరించారు. ఎఇఒ జి.పి.శ్రీనివాసరావు, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో లబ్ధిదార్లతో కలెక్టర్, ఎమ్మెల్యే

వినుకొండలో గ్యాస్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

వెల్దుర్తి మండలంలో గ్యాస్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం ప్రారంభం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు జిల్లాలో గురజాల నియోజవర్గానికే దీపం-2 పథకానికి ఎక్కువ మంది లబ్ధిదార్లున్నారని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో దీపం 2 పథకాన్ని శుక్రవారం ప్రారంభించగా కార్యక్రమానికి పిడుగురాళ్ల తహశీల్దార్ మధుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హాజరై సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 7.6 లక్షల గ్యాస్ కనెక్షన్ వినియోగదారులుంటే, గురజాల నియోజకవర్గంలో 1.20 లక్షల కనెక్షన్‌లు ఉన్నాయని, అందులో 77,682 కనెక్షన్‌లు దీపం-2కు అర్హత కలిగి ఉన్నాయని వివరించారు. అనంతరం 4వ వార్డులో వికలాంగులకు సామాజిక పింఛను అందించారు. ఆర్‌డిఒ ఇ.మురళీకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ కె.వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణం వెంగళరెడ్డి నగర్‌లో ఏడాదికి 3 ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందించే పథకాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు

సత్తెనపల్లిలో పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

టి.జయప్రకాష్ నారాయణ, వై.రామస్వామి, జాన్‌బాబు, తహశీల్దార్ చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలోని శ్రీరాంపురం తండలో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఎంపిడిఒ ప్రసాద్, తహశీల్దార్ బాష, ఇన్‌ఛార్జి ఎంఇఒ పూర్ణచంద్రరావు, ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఒకటవ తేదీనే సామాజిక పింఛన్లు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని 15,17 వార్డుల్లో సామాజిక పింఛన్లను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. పురపాలక సంఘ పరిధిలో వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ పి.నరసింహారావు, నాయకులు కె.దుర్గారావు, యలమంద, సైదయ్య, కేశవరెడ్డి, చిన్న వెంకటరామిరెడ్డి, అనిల్, బ్రహ్మం, శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత గ్యాస్ పథకాన్ని స్థానిక గ్యాస్ ఏజెన్సీ వద్ద టిడిపి జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ ప్రారంభించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారంతా ఉచిత గ్యాస్‌కు అర్హులేనన్నారు. సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తహశీల్దార్ దానియేలు, ఎంపిడిఒ రామకృష్ణ, నాయకులు రాంగోపాల్రావు, ఆంజనేయులు, అప్పారావు, ముంతాజ్, కృష్ణకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పథకాన్ని స్థానిక 23వ వార్డు కొట్నాల బజార్, బ్రాహ్మణపల్లి, నాగిరెడ్డిపల్లిలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 40 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుందని, సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందని చెప్పారు. ఉచిత సిలిండర్‌పై ఏ సమస్యలున్నా టోల్‌ఫ్రీ నెంబర్ 1967కు సంప్రదించాలని సూచించారు.

పొట్టి శ్రీరాములకు ఘన నివాళి



ప్రజాశక్తి- మాచర్ల

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యజించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు చిరస్మరణీయులని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలో ఆర్యవైశ్య సంఘ నేతలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ పి.నరసింహారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు, యలమంద, సైదయ్య, కేశవరెడ్డి, చిన్న వెంకటరామిరెడ్డి, అనిల్, పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అవోపా అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాద్ నివాళులు అర్పించారు. కార్యదర్శి ఒ.చెన్నకేశవరావు, వి.సుందరరావు, బి.రాజా, ఎం.నాగేశ్వరరావు, కె.రవికుమార్, బి.బ్రహ్మం, ఎం.గాలేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు. వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక చౌత్రా సెంటర్లోని పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకులు శుక్రవారం పూల మాలలు వేసి నివాళు లర్పించారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో ఆర్యవైశ్య సామాజిక తరగతి వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, కార్యదర్శి డి.నాగేంద్రం, చీఫ్ ఆర్గనైజర్ ఎం.ప్రసాద్, సూర్యరావు, వీరయ్య, సాంబశివరావు, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, కె.రమేష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహనీయుడని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గాంధీ చౌక్ వద్ద గల శ్రీరాములు విగ్రహానికి, చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్, నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వనమా సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మాజేటి వెంకటేష్, టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు అత్తులూరి సుబ్బారావు, పెరుమళ్ళ సత్యనారాయణ, దోగిపర్తి విజయ్, ఊరా భాస్కరరావు, బత్తుల మురళి, టిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, మాబు, సంజీవరావు పాల్గొన్నారు.

నేటి నుంచి నాగార్జున సాగర్ టు శ్రీశైలం లాంచి విహారయాత్ర

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో నదిలో లాంచి విహారయాత్ర శనివారం పున: ప్రారంభమవుతుందని తెలంగాణ పర్యటక శాఖ అధికారులు తెలిపారు. శనివారం బయల్దేరిన లాంచీ సాయంత్రానికి శ్రీశైలం చేరుకుంటుంది. అక్కడ చూడదగ్గ ప్రదేశాలను సందర్శించి రాత్రి బస చేసిన అనంతరం మరుసటి రోజు శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవాలయాన్ని దర్శించుకుని నాగార్జునసాగర్‌కు తిరుగు ప్రయాణమవుతారు. రెండ్రోజులపాటు జరిగే ఈ ప్రయాణానికి పర్యాటక శాఖ ప్రత్యేక ప్యాకేజీలను ఏర్పాటు చేసింది. నాగార్జున సాగర్ నుండి శ్రీశైలానికి వెళ్లి తిరిగి వచ్చేందుకు పెద్దలకు రూ.3 వేలు, పిల్లలకు రూ.2400గా నిర్ణయించారు. కేటాయించారు. శ్రీశైలం వెళ్లేందుకు పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1600గా టిక్కెట్ ధర నిర్ణయించారు. పకృతి పచ్చదనంతో కప్పేసిన ఎత్తైన కొండల మధ్య సాగే ఈ లాంచీ ప్రయాణం పర్యాటకులను మైమరిపిస్తుంది. అతి తక్కువ ఖర్చుతో అంతులేని ఆనందాన్నిస్తోంది. సాగర్ నుంచి దాదాపు 6 గంటల పాటు క్రూయిజ్ టూర్ మొదలవుతుంది. ఆరు గంటల పాటు సాగే ఈ జర్నీలో పక్షుల కిలకిలారావాలతో నీటి సవ్వడుల మధ్య ఆద్యంతం ఆసక్తిగా సాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు.

జిల్లా పరిషత్ హైస్కూల్లో మాక్ పోలింగ్

ప్రజాశక్తి-తాడేపల్లి

భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన విద్యార్థిని విద్యార్థులు అవగాహన కల్పించడానికి శుక్రవారం తాడేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మాక్ పోలింగ్ నిర్వహించారు. మెంబర్ అఫ్ స్కూల్ లెజిస్లేటివ్ (ఎమ్మెల్సీ) గా 9వ తరగతి చెందిన పి మేఘన 34 ఓట్లతో గెలుపొందినట్లు ప్రకటించారు. ఎలక్షన్ నోటిఫికేషన్ దగ్గర నుండి నామినేషన్ వేయడం, ఓటర్ లిస్ట్ ప్రకటించడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం, అనంతరం ఓట్లు లెక్కించి విజేతను ప్రకటించడం అన్నీ కూడా మామూలు ఎన్నికలు ఎలా జరుగుతాయో అలా జరిపారు. ఎలక్షన్ అధికారిగా సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు గుర్రం సురేష్ వ్యవహరించారు. విజేతగా నిలిచిన మేఘనను హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి అభినందించారు.

మంత్రి పేరుతో వసూళ్ల దందా..?

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ గారి పేరుతో వసూళ్ల దందా నడుస్తుంది. ఇది మంత్రిగారి తెలిసే జరుగుతోందా....? తెలియక జరుగుతుందో....? తెలియక ఆ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు ఆందోళన చెందుతున్నారు.

మంగళగిరి నియోజక వర్గంలో సిపిఎం అభ్యర్థి నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు తర్వాత అత్యధిక మెజార్టీతో గెలిచి నారా లోకేష్ చరిత్ర సృష్టించారు. అంత భారీ మెజార్టీ కట్టబెట్టడానికి గత ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతో పాటు ప్రత్యర్థీ పార్టీ బలమైన అభ్యర్థిని నిలపలేదని వాదన కూడా వినపడింది. లోకేష్ గెలిస్తే నియోజకవర్గంలో ఎప్పటినుంచో పార్టీ కోసం పనిచేస్తున్న తమకందరికీ మంచి రోజులు వస్తాయని సీనియర్లు భావించారు. ప్రస్తుతం అందుకు విరుద్ధంగా జరుగుతుందని రాజకీయాల్లో తలపండినవారు పెదవిరుస్తున్నారు. ప్రజా దర్బార్ పేరుతో కొన్ని సమస్యలు పరిష్కరించి ఆయా బాధితుల మన్ననలను కూడా లోకేష్ పొందారు. ఆయనకు తెలియకుండా ఒక లాబీ జరుగుతుందనేది నియోజకవర్గంలో చర్చ నడుస్తుంది. అందులో మొదటిది మద్యం షాపుల్లో ఆయన పేరు చెప్పి కొందరు జోక్యం చేసుకుంటున్నారని కొంతమంది బాహ టంగానే విమర్శిస్తున్నారు. మంత్రి గారి పేరు ఉపయోగిం చుకొని మద్యం షాపులు దక్కించుకున్న వారి దగ్గర నుండి మాకేంటని చెయ్యి సాచి వసూళ్ల పర్వానికి తరలిపోయారని చర్చ నడుస్తుంది. మద్యం షాపులు పాడుకున్న వ్యక్తులు అదే సెంటర్లో షాపు నిర్వహించాల్సి ఉండగా, వేరే చోట ఆ షాపులు నిర్వహించేందుకు మంత్రి పేరు చెప్పి డబ్బులు కాజేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇందులో పార్టీలో ఎప్పటినుండో పని చేస్తున్న వారి నుండి గాక, నిన్న గాక, మొన్న వచ్చిన వారికి పనులు చక చక జరిగిపోతున్నాయని సీనియర్లు పెదవిరుస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి మద్యం షాపులు దక్కించుకొని తమ హవా కొనసాగిస్తున్నారు. వేరే పార్టీ నుండి కొత్తగా తెలుగుదేశంలోకి వచ్చిన వారికి, గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన మరికొందరికి దక్కే విధంగా చేస్తున్నారనేది నియోజకవర్గంలో చర్చగా మారింది. మద్యం షాపులు లైసెన్స్ పొందిన సమీపంలోనే తమకు అనుకూలమైన ప్రైవేటు వ్యక్తులకు షాపులు ఇస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఎప్పటినుంచో తెలుగుదేశం జెండా పట్టుకొని పనిచేస్తున్న అసలైన తెలుగు తమ్ముళ్లకు అన్యాయం జరుగు తుందని వాపోతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో లోకేష్ గెలుపులో కీలకపాత్ర వహించిన మంగళగిరి చెందిన అదే సామాజిక వర్గానికి చెందిన ఓ నాయకుడిని కూడా మంత్రి మనుషులు అని చెప్పుకొని కొందరు పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. ఉచిత ఇసుక విధానం అంటూనే, ఇప్పటికీ గత ప్రభుత్వం లో మాదిరిగానే ఇసుక ధర ఉండటంతో భవన నిర్మాణ కార్మికులతో పాటు చిన్నపాటి ఇల్లు నిర్మించుకుని యజమానులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందులో కూడా మంత్రి పేరును ఉపయోగించుకుని కొందరు తమ దందా కొనసాగి స్తున్నట్టు నియోజకవర్గం ో గుసగుసలు వినిపిస్తున్నాయి.స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పేరు చెప్పి సిండికేట్ గా ఏర్పడి కొంతమంది అన్ని తామే అని ఎగ్రవీగిపోతున్నారని నియోజక వర్గంలో చర్చ నడుస్తుంది. మంత్రి నారా లోకేష్ ఇటువంటి వాటిని అనుమతించరని, మద్యం వేలపాటల్లో గాని, ఇసుక విధానంలో గాని ఆయన ప్రమేయం ఉండదని కొందరు తెలుగు తమ్ముళ్ల చెబుతున్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించి ,మంత్రి పేరు ఉపయోగించుకొని దందాసాగిస్తున్న చర్యలు తీసుకొని పార్టీని, కార్యకర్తలను గా డిలో పెడతారని పసుపు జెండా నమ్ముకున్న కార్యకర్తలు భావిస్తున్నారు.

నేడు కంటే రంగారావు వర్ధంతి సభ

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాత కంటే రంగారావు 38వ వర్ధంతి సందర్భంగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు మంగళగిరి సిపిఎం కార్యాలయంలో బహిరంగ సభ జరుగుతుందని సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్ శుక్రవారం తెలిపారు. సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. పార్టీ సభ్యులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

జడ్‌పిహెచ్ పాఠశాలలో మిడ్డేమీల్ పరిశీలిస్తున్న డిపిఒ

ఆక్రమణలు తొలగించండి : డిపిఒ

ప్రజాశక్తి - దుగ్గిరాల : డ్రైనేజీకి అడ్డంగా నిర్మించిన ఆక్ర మణలు తొలగించాలని డిపిఒ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ బి.వి.ఎన్ సాయికుమార్ మండల అధికారులను కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని జగనన్న కాలనీలో శుక్రవారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి అడ్డంగా నిర్మించిన ఆక్రమణలు తొలగించాలని కోరారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం అమలు జరుపుతున్న తీరు పరిశీలించి విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో భోజనం చేయకుండా క్యారేజీ తెచ్చుకుంటున్న విద్యార్థులు నడిగి కారణం తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వం చేపట్టిన అపార్ (ఆటోమేటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడి కార్డు డేటా ఎంట్రీ రిజిస్ట్రేషన్‌లో సమస్యలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఈ ఓపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ హౌసింగ్ ఏఈ జీవి సుబ్బారావు ఏపిఎం జి సురేష్ గ్రామ కార్యదర్శి కె వివేకానంద మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల సుందరం పాల్గొన్నారు.

మలేరియాపై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దోమలు ఉత్పత్తి చేసే లార్వా నియంత్రణతోనే దోమలను పూర్తిగా నిర్మూలించవచ్చని తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా స్థానిక సుల్తానాబాద్ కుమార్ కాలనీలో శుక్రవారం దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో దోమల లార్వా అభివృద్ధి చెందే మూలాలను తొలిగించారు. అనంతరం నీటి నిల్వలు కారణంగా కలిగే అనార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మెరుగైన వైద్య సేవలకు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వైద్య శాలల్లో నిర్వహించే పరీక్షలతో పాటు మందులను ఉచితంగా పొందవచ్చన్నారు. 2027 నాటికి జీరో మలేరియా కేసులు నమోదవ్వాలని, అలాగే 2030 నాటికి

మలేరియా రహిత దేశంగా తీర్చిదిద్దటమే లక్ష్యంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి అందె బాలచంద్ర మౌళి, తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, మలేరియా ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, బండారు నాగమల్లేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త షేక్ నవీద్, షేక్ రషీద్ భాషా కార్యకర్త సుజాత భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

అనారోగ్యానికి గురై, వివిధ ప్రైవేట్ ఆసుత్రుల్లో వైద్య సేవలు పొంది, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నగదును టీడీపీ నాయకులు గురువారం అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో బాధితుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఎంటిఎంసి పరిధి కుంచనపల్లిలో కె నాగేశ్వరరావుకు రూ.25,166, తిరుమల శెట్టి ఆదిశేషమ్మకు రూ.1,62,000, కొలనుకొండ గ్రామానికి చెందిన బి మార్కండేయులుకు రూ.97,461 చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి

చంద్రబాబుకు ఆర్థికసాయం పొందినవారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ, జన సేన అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా, ఇప్పటం టీడీపీ జనసేన పార్టీ అధ్యక్షులు శంకరశెట్టి పిచ్చయ్య, గాజుల రాంబాబు, కొలనుకొండ టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల రంగారావు, బళ్ళ నాగరాజు, నూతక్కి నాగేశ్వరరావు, శ్రీధర్, పుసులూరి శ్రీనివాసరావు, జముడు గాని రత్తయ్య, తోటకూర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

జెండర్ అంశంపై కెఎల్‌యులో సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కేఎల్ విశ్వవిద్యాలయంలో జెండర్ సెన్సిటైజేషన్ మీద అవగాహన సదస్సు డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం నిర్వహించారు. ఒగా, హైకోర్టు న్యాయవాది పోలిశెట్టి సుభాషిణి జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై విశదీకరించారు. స్త్రీలను గౌరవించాలని, మహిళలు కూడా అన్నిరంగాలాలో రాణించే సామర్థ్యం సాధించాలని తెలియజేశారు. సమాజాంలో పురుషులతో పాటు స్త్రీలకు సమాన అవకాశాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రోఫెసర్ వీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ రూత్ రమ్య, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ఎ.విజయరత్నం, పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాది సుభాషిణిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

ఎమ్మెల్యే నుండి రాయితీ సిలిండర్‌లు అందుకుంటున్న మహిళలు

సూపర్ సిక్స్ పథకాలు అమలు

ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి -తాడికొండ

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. తాడికొండ అడ్డరోడ్డు సమీపంలోని కామాక్షి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో దీపం పథకం లబ్దిదారులకు శుక్రవారం గ్యాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సంక్రాంతి నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రాష్ట్రం రూ.10 లక్షల 50 వేల కోట్ల అప్పుల ఊబిలో ఉందన్నారు. పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 12,500 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. రాజధానిలో ముళ్ళ కంపను తొలగించేందుకు రూ.36 కోట్లు వెచ్చించటం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అధ్వానంగా ఉన్న రహదారులను నిర్మిస్తామన్నారు. శనివారం అడ్డరోడ్డు-పొన్నెకల్లు, పొన్నెకల్లు-దామరపల్లి ప్రధాన రహదారిని అధికారులతో సందర్శిస్తానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తలశిల ప్రసన్న, కే శివరామయ్య , జనసేన నాయకులు జ్యోతి , బిజెపి నాయకులు కంటేటి బ్రహ్మయ్య, తహసీల్దార్ కే నాసరయ్య, ఎంపీడీవో సమతా వాణి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛను నగదు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం తెల్లవారుజాము నుండే నిర్వహించారు. కమిషనర్ అలీం బాష పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు నందం అబద్దయ్య, తదితరులు పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి నగదును అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు పెన్షన్ నగదును అందుకున్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించిన క్రీడాకారిణి జ్యోతి సురేఖ

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రఖ్యాత విలువిద్య క్రీడాకారిణి పద్మశ్రీ అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ కుటుంబ సమేతంగా శుక్రవారం మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

బాధ్యతలు చేపట్టిన ఆచార్య సురేష్‌ను అభినందిస్తున్న వర్సిటీ సిబ్బంది, తదితరులు

వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ సురేష్ కుమార్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల నూతన ప్రిన్సిపల్ గా ఇంగ్లీష్ విభాగం సీనియర్ ఆచార్యులు, ట్రాన్స్‌లేషన్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. సురేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆయన ప్రిన్సిపల్ గా పదోన్నతి పొందారు. ఆచార్య స్వరూపారాణి ప్రిన్సిపాల్ బాధ్యతలను సురేష్ కుమార్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య కే . గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కే. రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలంలు సురేష్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం పలు విభాగాధిపతులు, అధ్యాపకులు సురేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ తనకు ప్రిన్సిపల్‌గా అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని, వర్సిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించేలా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ రేణుక

అపార్ నమోదు వేగవంతం చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) నమోదును వేగవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఆదేశించారు. శుక్రవారం గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల్లోని ప్రభుత్వ, అన్ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ అపార్ నమోదు విషయంలో ప్రధానోపాధ్యాయులు అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. గుంటూరు జిల్లా 22వ స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. సమావేశానికి గైర్హాజరైన సుమారు 16 మంది హెచ్‌ఎంలకు సంజాయిషీ కోరుతూ మెమోలు జారీ చేశారు. అలాగే విద్యార్థుల, తల్లిదండ్రుల ఆధార్‌లోని తప్పులను సరిచేసేందుకు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని గుంటూరు నగర కమిషనర్‌ను కోరారు. జిఎంసి డిప్యూటీ కమిషనర్ జి.హెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల కోరిక మేరకు నగరంలో సంబంధిత అధికారులతో మాట్లాడి ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అపార్ నమోదులో ఏదైనా సందేహాలు ఉంటే డిఇఒ కార్యాలయంలోని ఐటి సిబ్బందినిగానీ, సమగ్ర శిక్ష సిబ్బంది ద్వారా అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, ఎంఇఒ ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

అపార్ సాఫ్ట్‌వేర్ సరళతరం చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

గత రెండ్రోజులుగా అపార్‌లో విద్యార్థుల పేర్లు నమోదు కోసం ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారని, అపార్ సాఫ్ట్‌వేర్‌ను సరళతరం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ కోరారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన వారు మాట్లాడుతూ అపార్ పని వల్ల బోధన పూర్తిగా అటకెక్కిందన్నారు.కొందరి విద్యార్థుల పేర్లు ఎన్నిసార్లు ప్రయత్నించినా నమోదు కావట్లేదని, కనీసం కారణం కూడా సాఫ్ట్‌వేర్ చూపకపోవడంతో ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల పేర్లు ఆధార్‌లో ఒక విధంగా పాఠశాల రికార్డులలో ఇంకో విధంగా ఉండడం ఒక సమస్య అయితే, కొన్ని పేర్లు ఆధార్, పాఠశాల రికార్డులలో ఒకే విధంగా ఉన్నా కూడా అపార్‌లో నమోదు కావట్లేదన్నారు. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులలో ఉపాధ్యాయులు ఉంటే పైనుంచి అధికారులు గంట గంటకు ఫోన్ చేసి పూర్తి కావాలని ఒత్తిడి చేయడం వలన ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కావున సాఫ్ట్‌వేర్‌ను సరళతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచురుణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్స్ బురాన్, నరసింహారావు, భుజంగరావు పాల్గొన్నారు

నగర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

స్టేక్ హోల్డర్స్‌తో సమావేశంలో కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర సమగ్రాభివృద్ధి, స్వచ్ఛ గుంటూరు సాధనకు స్టేక్ హోల్డర్స్ సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరాభివృద్ధిపై నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీలు కెఎస్. లక్ష్మణ రావు, సిహెచ్.ఏసురత్నం, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, వివిధ సంస్థల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ తొలుత నగర విస్తీర్ణం, జనాభా, రోడ్లు, పార్కులు, జిఎంసి నుండి చేపడుతున్న తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. షుమారు 11.50 లక్షల జనాభాకి తగిన తాగునీటిని అందించలేక పోతున్నామని, ప్రధానంగా విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలకు సరిపడా నీటి సరఫరా జరగట్లేదన్నారు. త్వరలో ఏఐబి, అమృత్ ప్రాజెక్టులో ఫేజ్ 1, 2లను పూర్తి చేసి తాగునీటి సమస్య పరిష్కారనికి చర్యలు తీసుకుంటా మన్నారు. డిశంబర్ నాటికి గోరంట్ల కొండపై ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారు. పారిశుధ్యానికి సంబంధించి 2.50 లక్షల ఇళ్లను 786 మైక్రో ప్యాకెట్స్‌గా విభజించి, ఒక్కో ప్యాకెట్‌కి ఇద్దరు కార్మికులను కేటాయిస్తున్నామన్నారు. మైక్రో ప్యాకెట్‌లో కేటాయించ బడిన కార్మికులే ఇంటింటి చెత్త సేకరణ, అంతర్గత డ్రైన్లు శుభ్రం చేస్తూ పూర్తి భాధ్యత వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మేజర్ డ్రైన్లలో సిల్ట్ తీయడానికి ప్రత్యేకంగా కార్మికులను తీసు కుంటామని, వెహికిల్ షెడ్‌లో ప్రతి వాహనం రన్నింగ్‌లో ఉండేలా చూస్తామన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల తరలింపునకు త్వరలో ప్రత్యేకయాప్ తీసుకొస్తామని, జిటిఎఎస్‌ల

ఏర్పాటు కూడా వేగవంతం చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు నగరానికి సరిపడా తాగునీరు ఉన్నప్పటికీ సరఫరా వ్యవస్థ పటిష్ఠంగా లేక పోవడం వలన ప్రజలకు పూర్తి స్థాయిలో నీటిని అందించ లేక పోతున్నారన్నారు. అలాగే నగరంలో తాగునీటి పైప్ లైన్లు, డ్రైనేజీ లైన్లు ఒకేచోట ఉన్న వాటిని వెంటనే షిఫ్ట్ చేయాలన్నారు. గోరంట్ల వాటర్ ప్రాజెక్ట్ పూర్తిచేసి, రిజర్వాయర్లను నిర్దేశిత గడువు ప్రకారం శుభ్రం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లా డుతూ రాజధాని అమరావతికి చేరువగా ఉన్న గుంటూరులో అభివృద్ధి పనులు ప్రణాళికా బద్దంగా జరగాలన్నారు. కృష్ణానది నుండి నీటిని నల్ల పాడు లోని 110 ఎకరాల చెరువుకి పంపింగ్ చేస్తే గ్రావిటి ద్వారా నగరానికి నీటిని అందించవచ్చని, అందుకు షుమారు రూ.150 కోట్లు ఖర్చు అవ్వచ్చన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శివారు ప్రాంతాలు, ప్రగతినగర్ ప్రాంత ప్రజలకు తాగునీటిని అందించాల్సిన అత్యావశ్యకత ఉందన్నారు. నగరంలో ప్రత్యేకంగా వాటర్ మేనేజ్మెంట్ బోర్డ్ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం చేసి, ప్రభుత్వానికి పంపాలన్నారు. పట్టాలు లేని ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి ఆక్రమిత పన్ను విధించి నీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని కోరారు. సమావేశ అనంతరం స్టేక్ హోల్డర్స్ నుండి అర్జీలు, సూచనలు వ్రాత పూర్వకంగా తీసుకున్నారు. అలాగే stakeholders. gunturcorporation@gamil.comకి మెయిల్ ద్వారా కూడా తమ సూచనలను అందించవచ్చని, సూచనల మేరకు నగర అభివృద్ధికి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. సమావేశంలో నగర అదనపు కమిషనర్ సిహెచ్. ఓబులేసు, సిటిప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిఎం ఒహెచ్ డాక్టర్ శోభారాణి, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, టిడిపి ఫ్లోర్‌లీడర్ కె.రవీంద్ర, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతంపై విచారణ చేయండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర వక్ఫ్ సంస్థ అధికారుల పనితీరుపై వెంటనే ప్రభుత్వం విచారణ చేయాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహమ్మద్ కలీం, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి కోరారు. గుంటూరులోని ఫ్రంట్ కార్యాలయంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆస్తులు ఆన్యాక్రాంతం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. అక్రమాలపై సిఐడి విచారణ చేయాలని కోరారు. సిఎం చంద్రబాబుకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని త్వరలో ముస్లిం ప్రజా సంఘాల తరపున సదరు అంశంపై న్యాయ పోరాటం కొరకు కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని తదుపరి కార్యాచరణ చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

మొదటి రోజు 95 శాతం పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు మొదటి రోజు 95 శాతం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలినవి శనివారం పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలోని 17 మండలాలు, గుంటూరు కార్పొరేషన్, నాలుగు పట్టణాల్లోని 2,58,053 మందికి రూ.109.84 కోట్లు విడుదల అయ్యాయన్నారు. అలాగే తాడికొండ నియోజకవర్గం, లాంలో వృద్ధాప్య పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేయకుండా గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు పిలిచి ఇస్తున్నారని, ఇదే పరిస్థితి మరికొన్ని గ్రామాలలో కూడా ఉందని ఫిర్యాదు అందిందన్నారు.దీనిపై గుంటూరు డిఎల్‌డిఒను విచారణ అధికారిగా నియమించామన్నారు. లాంలోని అంగన్‌వాడీ కార్యకర్త, పింఛన్ పంపిణీ అధికారిగా పనిచేస్తున్న కె.సామ్రాజ్యంకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా ఛార్జ్‌మెమో జారీ చేసినట్లు చెప్పారు.

డిఆర్‌ఒకు ఎపిజిఇఎ నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

నూతన డిఆర్‌ఒకు బాధ్యతలు స్వీకరించిన యస్. ఖజావలిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిఆర్‌ను కలిసిని వారిలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ఆర్గనై జింగ్ సెక్రెటరీ కరిముల్లాషాఖాదిరి, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నీలిమా తదితరులున్నారు.

డిఆర్‌ఒకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఎపిఎన్‌జిఒ నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి -గుంటూరు

గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. ఎస్. కె ఖాజా వలిని శుక్రవారం ఏపీఎన్‌జీవో అసోసియేషన్ నాయకులు కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒకు ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. డిఆర్‌ఒను కలిసిన వారిలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.శ్యాంసుందర్, గుంటూరు నగర అధ్యక్షులు ఎస్.పి. ఎస్ సూరి, కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్ కుమార్, అమరావతి తాలూకా కార్యదర్శి రావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు పూలబొకే అందచేస్తున్న నాయకులు

సుందరాచారికి అభినందనలు

గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుందరాచారిని ఏపిఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు కళాశాలలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.